కాఫీ పళ్లు సేకరణకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించండి

ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : కాఫీ పళ్ల సేకరణకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ ఆదేశించారు. కాఫీ ఎ ఇ ఓలు, ఫీల్డు కన్సల్టెంట్లు, హార్టీ కల్చర్ కన్సల్టెంట్లు, చింతపల్లి మాక్స్ సొసైటీ ప్రెసిడెంట్, బోర్డు డైరెక్టర్లతో గురువారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలోని 11 మండలాల నుండి రెండు వేలటన్నులకు తగ్గకుండా కాఫీ పళ్లను సేకరించాలని స్పష్టం చేసారు. 350 టన్నుల పార్మెంటు ను ఉత్పత్తి చేయాలని పేర్కొన్నారు. మాక్స్ సంస్థ బోర్డు డైరెక్టర్ల సంఖ్యను పెంచి 11 మండలాలకు విస్తరించామని చెప్పారు. అన్ని మండలాల రైతులకు భాగ స్వామ్యం కల్పించామన్నారు. కాఫీ సేకరణలో బోర్డు డైరెక్టర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కాఫీ పళ్ల రవాణా వాహనాలకు మండలాలు, దూరాన్ని దృష్టిలో పెట్టుకు రవాణా చార్జీలను నిర్దేశించారు.

గ్యాస్ పైపుల అక్రమాలపై రెవిన్యూ శాఖ అధికారుల విచారణ

- విచారణలో సరిగా సమాధానం ఇవ్వని గ్యాస్ కార్యాలయం మేనేజర్
- గ్రామస్థాయిలో లబ్ధిదారుల ముందు విచారించాలి
- ఏపీ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కూడా రాధాకృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో ఈ కేవైసీ, ఉచిత గ్యాస్ నమోదు పేరుతో వంద రూపాయలు గ్యాస్ పైపును 200కు అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఆరోపణలపై జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ ఆదేశాలతో పాడేరు రెవెన్యూ శాఖ అధికారులు ఆరై భాస్కర రావు, వీఆర్వో రవి ఆధ్వర్యంలో గ్యాస్ గోడౌన్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా సంవత్సరానికి ఉచిత మూడు గ్యాస్ సిలిండర్లు ప్రతి ఒక్క లబ్ధిదారుడు కి ఇస్తామన్న విషయం పాఠకులకు విధితమే. ఇది తమ ఉచిత గ్యాస్ సిలిండర్లు తీసుకునేందుకు ముందుగా ఈ కేవైసీ చేసుకోవాలని గ్యాస్ గోడౌన్ అధికారులు లబ్ధిదారులకు పిలిచి ఈ కేవైసీ చేయకుండా గ్యాస్ పైపులు వంద రూపాయలు ఎంఆర్పి రేటు ఉండగా అదనంగా ఇంకొక వంద రూపాయలు మొత్తం 200 రూపాయలు వసూలు చేయటంతో పాటు అవసరం ఉన్నా లేకపోయినా బలవంతంగా పైపులను కొనిపించడం, ఫోన్ నెంబర్ యాడ్ కానీ వాళ్లకు ఒకసారి పైపు విక్రయిస్తూ, ఫోన్ నెంబర్ యాడ్ అయింది ఈకేవైసీ చేయాలని కార్యాలయానికి వెళ్తే మరొకసారి పైపు కొనవాల్సిందేనంటూ, మేం మొన్న వచ్చినప్పుడు పైపు కొనుక్కున్న ఇప్పుడు అక్కర్లేదు అన్న మీరు కొన్నట్టు ప్రూఫ్ ఏంటని లబ్ధిదారులకు బలవంతంగా పైపులు కొనిపించిన గ్యాస్ గోడౌన్ అధికారులపై గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ కలెక్టర్ కి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం వరుసగా అన్ని పత్రికల్లో కథనాలు వెలువడడం పై దాంట్లో భాగంగా గురువారం విచారణ నిమిత్తం రాధాకృష్ణ లబ్దిదారుల ఎదుట రెవెన్యూ అధికారులు గ్యాస్ గోడౌన్ మేనేజర్ను విచారణ జరిపారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ విచారణ సమయంలోఫిర్యాదు చేసిన మీరు ఉండాలని అధికారులు సమాచారం ఇవ్వడంతో జరిగిన ఘటనపై సాక్షాలతో వాంగ్మూలం ఇవ్వడం జరిగిందన్నారు. అధికారులు ఇప్పటికైనా లబ్ధిదారుల దగ్గర వెళ్లి విచారణ

జరిపితే అసలు నిజాలు బయటకు వస్తుందని, అదనంగా వసూలు చేసిన డబ్బులు లబ్ధిదారులకు తిరిగి ఇప్పించి అక్రమాలకు పాల్పడిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విచారణ గ్యాస్ గోదంలో కాదు గ్రామస్థాయిలో లబ్ధిదారుల ముందర విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. పత్రికల్లో 100 రూపాయలు పైపుని 200 రూపాయలకు తీసుకుంటున్నారని రావడంతో గ్యాస్ అధికారులు అప్పటికప్పుడే 190 రూపాయలకు ఖరీదైన పైపులు తీసుకొచ్చి అమ్మకాలు కొనసాగించారని దాంట్లో కూడా 10 రూపాయలు ఎక్కువ తీసుకున్నారని విచారణ అధికారుల ముందు చెప్పడం జరిగిందని వారన్నారు. రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ ఇక్కడ విచారణ జరిపిందని విషయాలు జిల్లా కలెక్టర్‌కి అందజేయడం జరుగుతుందని దీనిపై కలెక్టర్ ఏనిర్ణయం తీసుకుంటారు వేచి చూడాలని చెప్పారని అన్నారు.

గిరిజన ఎమ్మెల్యేలు జీవో నెంబర్ 3పై అసెంబ్లీలో చర్చ జరపాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ : జీవో నెంబర్ 3పై ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చ జరపాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శాంతకుమారి డిమాండ్ చేశారు. మండలంలోని అరకు గ్రామంలో గురువారం సందర్శించిన ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు ప్రభుత్వ శాఖల్లో గిరిజనులకు వంద శాతం ఉద్యోగాలు కల్పించేందుకుగాను గతంలో జీవో నెంబర్ 3ను తీసుకొచ్చారన్నారు. అయితే ప్రస్తుతం ఆ జీవో రద్దు చేయడంతో గిరిజనులు ఉద్యోగాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు అరుకులో పర్యటించిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీవో నెంబర్ 3ను పునరుద్ధరిస్తానని బహిరంగంగా హామీ ఇచ్చారని అయితే ఇప్పటికి ఆరు నెలల గడుస్తున్న దానిపై చర్చ జరపకుండా ఉండడం విచారకరం అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిహెచ్ సాయిబాబా, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ సోమేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు చిన్నస్వామి, కార్యకర్తలు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ నుంచి సీలేరు వరకు సీప్లేన్ సేవలు

విశాలాంధ్ర-సీలేరు : విశాఖపట్నం నుంచి సీలేరు వరకు సీప్లేన్ సేవలు అందుబాటులోకి తెచ్చే ఆలోచన మళ్లీ తెరమీదకు వచ్చింది. ఇందుకు సంబందించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జీకేవీధి తహశీల్దార్ రామకృష్ణ ఇరిగేషన్ అధికారులతో కూడిన బఅందం సీలేరు జలాశయాన్ని సందర్శించారు. మారెమ్మ ఆలయం ఎదురుగా ఉన్న స్నానాల ఘాట్, మెయిన్ డ్యామ్‌ను పరిశీలించడం జరిగింది. సీ ప్లేన్ ల్యాడింగ్‌కు, టేకాప్‌కు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ విశాఖ నుంచి సీలేరు వరకు సీప్లేన్ నడపాలని 2017లోనే ప్రతిపాదనలు వచ్చినప్పటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. తాజాగా విజయవాడ నుంచి శ్రీశైలానికి సీప్లేన్ ట్రయల్ రన్ నిర్వహించడంతో ఈ అంశం మళ్లీ తెరపైకి వచ్చిందన్నారు. ఈ క్రమంలోనే సీలేరు జలాశయాన్ని పరిశీలించామని, ఇది చాలా విశాలంగా, లోతుగా ఉందని చెప్పారు. సీప్లేన్ ల్యాండింగ్, టేకాప్‌కు అనుకూలమేనని కలెక్టర్‌కు నివేదిక ఇస్తామన్నారు. జలాపుట్ జలాశయంలోనూ సీప్లేన్ ప్రయాణానికి సిబ్బంది సర్వే నిర్వహించారన్నారు. సీప్లేన్ అందుబాటులోకి వస్తే సీలేరు, ధారాలమ్మ ఆలయం, రేయిన్గేజ్ వంటి ప్రాంతాలకు పర్యాటకుల రాక పెరుగుతుందన్నారు.

స్వర్ణ పంచాయతీ సర్వేను డిఎల్‌పిఓ రాఘవన్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గంగవరం: కొత్తడ పంచాయతీలో జరుగుచున్న స్వర్ణ పంచాయతీ సర్వేను రంపచోడవరం డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అజయ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరం లో గురువారం సాయంత్రం పోలీసులు వాహనాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎస్ఐ రామకృష్ణ పలు వాహనాలను స్వయంగా పరిశీలించారు. గంజాయి అక్రమరవాణా పై నిఘా పెట్టామని దీనిలో భాగంగా పలువురు అనుమానితులను ప్రశ్నించారు. వాహన దారుల రికార్డులను తనిఖీ చేసారు.

పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి : కలెక్టర్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. జిల్లాలో డెస్టినేషన్ అభివృద్ధి అథారిటీని ఏర్పాటు చేసామన్నారు. గిరిజన యువతకు హస్తకళలో శిక్షణ అందించడానికి అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని పర్యాటక అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్, ఐటిడి ఏ పి. ఓలు, సబ్ కలెక్టర్లు, పర్యాటక అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక కేంద్రాలలో ప్లాస్టిక్ నిషేదం, పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని ఐటిడి ఏ పి.ఓలకు సూచించారు. వారపు సంతల్లో ప్లాస్టిక్ నిషేదానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేసారు. గిరిజన యువతీ యువకులకు, టూరిజం, ఆతిథ్య రంగాలలో తగిన శిక్షణ అందించడానికి ప్రతిపాదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, పర్చువల్గా ఐటిడి ఏ పి ఓ లు వి. అభిషేక్, కె. సింహాచలం, అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

తాటాకు ఇల్లు దగ్ధం

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరం మండలం యార్లగడ్డ గ్రామంలో అల్లంకుల మల్లయ్యకు చెందిన తాటాకు గృహం గురువారం అగ్ని ప్రమాదం సంభవించి కాళీ బూడిదయింది. తహసీల్దార్ వేణుగోపాల్ అక్కడకు వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం సమయంలో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఇంట్లో సామాగ్రి అంతా కాలిపోయాయని సుమారు లక్షా యాభై వేలు ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ శాంతి కుమారి, వీఆర్వో ధనలక్ష్మి, వీఆర్ఏ దుర్గా పాల్గొన్నారు.

సచివాలయాన్ని ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-అనంతగిరి : మండల పరిధిలో గల ఎస్ఆర్ పురం గ్రామ సచివాలయాన్ని గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ హాజరు పట్టి మూమెంట్ రిజిస్టర్ పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బంది కి తగు సూచనలు చేశారు సచివాలయం నుంచి బయటకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని తెలిపారు అదే విధంగా త్వరలో బయోమెట్రిక్ విధానం వస్తుందని దాన్నిబట్టే జీతాలు వస్తాయని అన్నారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది ద్వారా చేపడుతున్న ఎన్పీసీఐ మొబైల్ ఆధార్ బ్యాంక్ అకౌంట్ లింక్‌కి సంబంధించి ప్రతి లబ్ధిదారుడు చేసుకోవాలని క్షుణ్ణంగా చెప్పాలని తెలిపారు లేకపోతే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రావని అన్నారు ఈ కార్యక్రమం ఈనెల 25 లోపు 100% పూర్తి చేయలని ఆదేశించారు. అదేవిధంగా హౌస్ హెల్డ్ జియో టాకింగ్ సర్వే కూడా 25 కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు ఎవరు కూడా ఎన్పీసీఐ మరియు హౌస్ హెల్డ్ జియో టాకింగ్ సర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ

కార్యక్రమం లో ఎస్ఆర్ పురం సర్పంచ్ సన్యాసమ్మ పాల్గొన్నారు. అనంతరం కాశిపట్నం సచివాలయం వద్ద జరుగుతున్న స్పెషల్ ఆధార్ క్యాంపును సందర్శించే ఆధార్ ఎన్రోల్మెంట్, వంటివి ఆధార్ ఆపరేటర్ని అడిగి తెలుసుకున్నారు అనంతరం ప్రతి ఒక్కరూ ఆధార్ అప్ డేట్ చేసుకోవాలని తెలిపారు. మళ్లీ కొత్త ఆధార్ కార్డు ఎవరికైనా కావలసిన వచ్చిన తప్పక నమోదు చేయించుకోవాలని తెలిపారు.

రైతుల గోడు కూటమి ప్రభుత్వానికి పట్టదా..?

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : రైతుల గోడు ప్రభుత్వానికి పట్టదా అని,రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చాలా కర్కశంగా వ్యవహరిస్తుందని, రైతుల గోడు టిడిపి కూటమి ప్రభుత్వం పెడచెవిన పెట్టడం అన్యాయమని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.కృష్ణమూర్తి అన్నారు. ధాన్యం కొనుగోలు చేపట్టాక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం ఎం.కృష్ణమూర్తి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి కొనుగోలు చేసే దాన్యంలో ప్రభుత్వం చాలా కుట్రలు పన్నుతున్నాయన్నారు. ధాన్యం సీజనల్ ప్రారంభమైనప్పటికీ రైతులు ధాన్యం ఎక్కడ కొనాలో ఎప్పుడు కొనాలో ఎవరికి అమ్మాలో ఈరోజుకి ఎటువంటి ప్రణాళిక ప్రభుత్వం దగ్గర లేకపోవడం దురదష్టమని, గత ప్రభుత్వం కంటే మా కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని కోరుకుంటుందని ప్రతిరోజు డిప్యూటీ ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి ఆర్భాటపు ప్రకటనలు తప్ప రైతుకు ఎటువంటి భరోసా లేదని కొనియాడారు. ప్రతిరోజు లారీలకు లారీలు ధాన్యం రాష్ట్రాలు దాటుతుంటే ప్రభుత్వం ఎందుకు దాన్ని పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. పెత్తందారులతో, దళారులతో ప్రభుత్వం కుమ్మక్కై రైతులకు అన్యాయం చేపడుతుందని అన్నారు. అలా కానప్పుడు మరి ఎందుకు రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చైపట్టడం లేదని నిలదీశారు. అసలు దళారుల దగ్గరకు క్వింటాల్ క్వింటాలుగా ధాన్యం ఏవిధంగా చేరుతుంది.! రైతు భరోసా కేంద్రాల నుండి చేరుతుందా.? లేక ప్రభుత్వమే అడ్డగోలుగా అందిస్తుందా.! అనే స్పష్టత ప్రభుత్వమే ప్రకటన ద్వారా తెలపాలని అన్నారు. రైతుల ద్వారా ధాన్యం

కొనుగోలు చేపట్టకపోవడం వల్ల 1.66 ఎకరాలకు గాను మొత్తం 2.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ధర నష్టం వాటిల్లుతుందని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. కావున ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ధాన్యం ప్రభుత్వమే నేరుగా కనీసం మద్దతు ధర 23 రూపాయలకు కొనాలని, ప్రభుత్వం ప్రకటించిన 2300 రూ.లకు మాత్రమే రైతులు ధాన్యం అమ్మాలని అంతకంటే తక్కువ ధరకు రైతులు ఎవరూ కూడా అమ్మొద్దని, ఈనెల 26 లోపు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేపట్టకపోతే 27వ తేదీన మండల తహసిల్దార్ కార్యాలయాల వద్ద అలాగే కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలకు రైతులందరూ పండించిన ధాన్యం పంటలతో కదలి రావాలని పిలుపునిచ్చారు.

20 లీటర్ల నాటుసారా స్వాధీనం

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని వలసబల్లేరు పంచాయతీ వలసగూడ గ్రామంలో గురువారం సాయంత్రం 20 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్టు నీలకంతపురం ఎస్సై నీలకంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు సమాచారం ప్రకారం వలసగూడ గ్రామానికి చెందిన పాలక ధర్మన్న అనే వ్యక్తి నాటుసారా అమ్ముతుండగా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

చేపల పెంపకం ద్వారా గిరిజనులకు ఆదాయం

ఐటిడిఏ ఏపీవో చిన్నబాబు

విశాలాంధ్ర-సీతంపేట : వరల్డ్ ఫిషరీస్ డే సందర్భంగా, సీతంపేట గిరిజన ప్రాంతాల్లో మత్స్య సంపద ద్వారా ఆదివాసీ కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూర్చవచ్చని ఐటిడిఏ ఏపీవో జి.చిన్న బాబు మరియు నాబార్డ్ డిడిఎం దినేష్ కుమార్ రెడ్డి అన్నారు.గురువారం వాసన్ సంస్థ ఆధ్వర్యంలో నౌగుడ గ్రామంలో ఆదివాసీ మత్స్యకార రైతులతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాసన్ సంస్థ చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ మోడల్‌లో భాగమైన నాటుకోళ్ల పెంపకం షెడ్లను ప్రారంభించారు. అనంతరం వారు రైతులతో సమావేశమై, వారి కుటుంబ జీవనాధార ప్రధాన వనరులపై చర్చించారు. చేపలు పెంపకంతో రైతులకు అధిక పోషక విలువలతో పాటు విటమిన్లు, కాల్షియం, ఐరన్, జింక్, పొటాషియం మరియు ముఖ్యమైన కొవ్వు ఆమ్లాలు అందుతుందని తెలిపారు. మోలా ఫిష్ పెంపకం ప్రాజెక్టును ప్రాథమిక దశగా ప్రారంభించగా, ఇది పౌష్టికాహార భద్రతకు మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసన్ సంస్థ ప్రతినిధులు ఎం.సన్యాసిరావు, డీకే పాత్రో, ప్రియాంక, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ సక్రమంగా అమలుచేయండి : ఐటీడీఏ ఏపీవో చిన్నబాబు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం దోనుబాబు ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. మెనూ సక్రమంగా అమలుపరచడం, వండిన ఆహార పదార్థాలు రుచికరంగా ఉండడం, పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచడం వంటి వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహణ చాలా బాగుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో సరుకుల దుకాణం దగ్ధం

విశాలాంధ్ర-మక్కువ : మండలంలో గల గిరిజన గ్రామమైన నంద గ్రామంలో బుధవారం నాటి రాత్రి అగ్ని ప్రమాదంలో వారణాసి వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన నిత్యవసర సరుకుల దుకాణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదానికి గురైనట్లుగా భావిస్తున్నారు సుమారు రెండు లక్షలు వరకు ఆస్తి నష్టం జరిగినట్లు చెబుతున్నారు ఈ దుకాణాన్ని ఆనుకొని ఉన్న ఒక గిరిజనుడి ఇల్లు కూడా ఈ అగ్ని ప్రమాదంలో కాళీ బూడిదయింది. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

స్కూల్ శానిటేషన్ వర్కర్ల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

విశాలాంధ్ర-బలిజిపేట : స్కూల్ శానిటేషన్ వర్కర్ల పెండింగ్ వేతనాలను చెల్లింపులు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. బలిజిపేటలో విద్యాశాఖకార్యాలయంలో ఆఫీస్ సిబ్బందికి వినతిపత్రం ఇచ్చారు. ఈసందర్భంగా నాయకులు లక్ష్మమ్మ మాట్లాడుతూ స్కూల్లో సానిటేషన్ సిబ్బందికి ఐదు నెలలు జీతాలు లేకపోవడం ఇంటిదగ్గర చాలా ఇబ్బందులు పడుతున్నార న్నారు. కనీస మౌలిక సదుపా యాలు మాస్కులు బ్లౌజులు యూనిఫామ్ గుర్తింపు కార్డులు ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో లక్ష్మమ్మ, తులసి, రజిని, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-కురుపాం : ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ టీ. లోకనాథం అన్నారు. గురువారం పెద్దగోత్తిలి రైతు భరోసా కేంద్రంలో రైతులకు ప్రభుత్వం రైతులకు 90 శాతం సబ్సిడీతో అందించినటువంటి మినుములు, శనగలు, సోడి విత్తనాలను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకొని వేసవి పంటలు వేసి అధిక లాభాలు సాధించి,లాభసాటి పంటలు పండించే దిశగా రైతులు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు భార్గవి, రైతులు పాల్గొన్నారు.

ఒట్టిగడ్డను ఇంజనీర్ల బృందం పరిశీలన

డిసెంబర్‌లో పనులు ప్రారంభించాలని ఆదేశం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : మండలంలో గల రావాడ ఒట్టిగడ్డ రిజర్వాయర్ ను ఇంజనీర్ల బృందం గురువారం సాయంత్రం పరిశీలించింది. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పర్యటనలో భాగంగా కమాండింగ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ)ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. మోహన్ రావు సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్ సుగుణాకరరావు ఈఈ ఆర్. అప్పలనాయుడు డిఈ రవికుమార్ జైకా టెక్నికల్ ఇంజనీర్ సబ్ జోన్ సాయి లక్ష్మీ కన్స్ట్రక్షన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ మోహన్ బాబు ఏఈ జీవి రఘులు ప్రాజెక్టును పరిశీలించిన బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్ ఆర్ మోహన్ రావు ఎస్ ఈ సుగుణాకర రావు మాట్లాడుతూ జైకా నిధులతో ప్రాజెక్టు పనులు త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. బిల్లులకు ఎటువంటి లోకాలేదని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీరు లేని కారణంగా పనులు త్వరితగతిన ప్రారంభించాలని అతి తొందరగా

ముగిసేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఇంతవరకు జరిగిన పనులను వారు పరిశీలించి మరింత నాణ్యత ప్రమాణాలతో పనులు జరగాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

ఎన్.ఆర్.సి కేంద్రాన్ని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి పరిశీలన

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా ఆసుపత్రిలో ఉన్న పోషకాహార పునరావాస కేంద్రాన్ని (ఎన్ఆర్సి) వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు గురువారం సాయంత్రం పరిశీ లించారు. కేంద్రంలో చేరిన ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్య వివరాలను కేస్ షీట్ లో పరిశీలించారు. ప్రతీ బెడ్ వారీగా సందర్శించి చిన్నారుల ఆరోగ్య పరిశీలన చేశారు. కేంద్రంలో చేరినప్పుడు బరువు, ఎదుగుదల ప్రస్తుత బరువు ఏ మేరకు వృద్ధి చెందినదో తూనిక పరికరం ద్వారా గమనించారు. అలాగే ప్రతీ రోజూ ఎన్ఆర్సిలో పిల్లలకు ఇస్తున్న పోషకాహార మెను గురించి అడుగగా రోజుకి ఏడు పర్యాయాలు అందజేస్తున్నామన్నారు. పోషకాహారంతో పాటు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ వేయించాలని సిబ్బందికి సూచించారు.ప్రతీ నెలా చేరుతున్న పిల్లల వివరాలను రికార్డులో పరిశీలించి బరువు,ఆరోగ్యం వృద్ధి చేందిన తర్వాత మాత్రమే డిస్చార్జ్ చేయాలన్నారు. మందులను పరిశీలించారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్ అక్కడ పిల్లల తల్లి దండ్రులతో మాట్లాడి వారి ప్రాంతాల్లో ఉన్న అంగన్వాడీ, ఆరోగ్య కేంద్రాల్లో పిల్లలకు అందుతున్న సేవలపై అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. పిల్లలకు మల, మూత్ర విసర్జన తర్వాత చేతులు పరిశుభ్రం చేసుకోవాలని, పిల్లలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆహారం తినిపించే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత సీజన్ లో పిల్లలకు శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ పరిశీలనలో డిఎస్ఓ శంకర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

గ్రీన్ అంబాసిడర్ల బకాయి వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-సీతానగరం : మండల పరిషత్ కార్యాలయం వద్ద సిఐటీయు ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు నిరసన తెలిపారు. సిఐటీయు జిల్లా కార్యదర్శి యమ్మల మన్మధరావు, సిఐటీయు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా2015 సంవత్సరంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని తద్వారా ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సదుద్దేశంతో స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమం ద్వారా గ్రీన్ అంబాసిడర్లను నియమించింది. వీరికి స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లించేవారు. తదుపరి కాలంలో వీరిని పంచాయతీలకు అప్పగించిన తర్వాత వీరి కష్టాలు మొదలయ్యాయి. పంచాయతీలు సక్రమంగా జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. రాజకీయ వేధింపులు అరికట్టాలని, గ్లౌజులు, సబ్బులు, కొబ్బరి నూనె సరఫరా చేయాలని, చెత్త ఎత్తే రక్షా బండ్లకు మరమ్మత్తులు పనులు చేర్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ల మండల అధ్యక్షులు జలుమూరు గౌరు, గుంట పోలయ్య, తోటరాము, సి హెచ్.శివున్నాయుడు, పెంకి తిరపతి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో తప్పుడు కులధృవీకరణ పత్రాలపై విచారణ

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు సచివాలయంలో ఆర్ఐ మహదేవ్ ఆధ్వర్యంలో తప్పుడు కుల ధఅవీకరణ పత్రాలపై విచారణ చేపట్టారు. సీలేరుకు చెందిన వేరువేరు కులాలకు చెందిన నలుగురు ఎస్టీ, ఎస్సీ సర్టిఫికేట్లు పొంది వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నట్లు కలెక్టర్‌కు ఫిర్యాదు అందిన నేపథ్యంలో ఈ విచారణ చేపట్టారు. ఫిర్యాదులో పేర్కొన్న నలుగురిని పది రోజుల్లో వారి కులాలకు సంబంధించి తండ్రి, తాతలకు సంబంధించిన పాత ధృవీకరణ పత్రాలు ఉంటే తీసుకువచ్చి నిరూపించుకోవాలని ఆర్ఐ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో స్వరూప్, సర్పంచ్ దుర్గో, ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, ఉప సర్పంచ్ వల్లీప్రసాద్, డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాస్, వార్డు సభ్యులు వానపల్లి అప్పారావు, కూటమి సభ్యులు కారే అప్పలరాజు పాల్గొన్నారు.

వాడి వేడిగా 'ఉపాధి హామీ పథకం' మండల స్థాయి సోషల్ ఆడిట్ గ్రామ సభ!

- పాల్గొన్న జిల్లా పిడి శివయ్య, ఏపీడి లోకేష్ ఆనంద్ కుమార్
- పనులు చేపట్టకుండానే లక్షల రూపాయలు గుత్తేదారులకు అడ్వాన్స్ రూపంలో చెల్లించినట్లు గుర్తింపు
- ఎంపీడీవో ఉపాధి హామీ పథకం ఏపీవోలను బాధ్యులను చేసిన అధికారులు

విశాలాంధ్ర-జి కె వీధి : మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం మండల స్థాయి సోషల్ ఆడిట్ గ్రామసభ వాడి వేడిగా సాగింది జాతీయ ఉపాధి హామీ పథకం కింద గూడెం కొత్త వీధి మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన 2688 పనులకు గాను ఉపాధి హామీ పథకం కూలీలకు చెల్లించిన 21 కోట్ల 13 లక్షల 50వేల 156 రూపాయలకు గాను అలాగే మెటీరియల్ కాంపోండ్ కింద 37 కోట్ల 77 లక్షల 30 వేల 462 రూపాయలకు జరిగిన గ్రామపంచాయతీ సోషల్ ఆడిట్ కార్యక్రమానికి మండల స్థాయిలో నిర్వహించిన సమావేశంలో జాతీయ ఉపాధి హామీ పథకం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శివయ్య.అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేష్ ఆనంద్ కుమార్ నేతృత్వంలో సోషల్ ఆడిట్ జరిగింది ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ బృందం నిర్వహించిన సోషల్ ఆడిట్లో లక్షల రూపాయల నిధులు పనులు నిర్వహించకుండానే అధికారులు గుత్తేదారులకు అడ్వాన్సు రూపంలో చెల్లించినట్లు జిల్లా పిడి శివయ్య ఏపీడి ఆనంద్ కుమార్ గుర్తించారు.దీనిపై తక్షణం చర్యలు తీసుకొని పనులను వేగవంతంగా చేయించాలని లేదంటే గుత్తేదారుల నుండి డబ్బులు తిరిగి రికవరీ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.పనుల నిర్వహణను పర్యవేక్షించకుండా బిల్లులు మంజూరు చేసిన మండల స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవడానికి పిడి సిఫార్సు చేశారు సోషల్ ఆడిట్ సభకు విచ్చేసిన ఉమ్మడి కూటమి నాయకులు జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయిలో సమగ్ర దర్యాప్తు జరిపి అధికారులు గుత్తేదారులపై చర్యలు చేపట్టాలని ప్రాజెక్టు డైరెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.దేవరపల్లి గ్రామపంచాయతీ లోని రెండు ప్రాంతాలలో రహదారులు నిర్మించకుండానే నిధులు స్వాహా చేసిన గుత్తేదారుడు రమేష్ పై చర్యలు తీసుకోవాలని అతని నుండి నిధులు రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే అతను చేపట్టిన వివిధ పనులకు బిల్లులు మంజూరు నిలిపివేయాలని అధికారులకు ఆదేశించారు ఈ గ్రామ సభలో వివిధ పంచాయతీలకు సంబంధించిన నివేదికలను సోషల్ ఆడిట్ అధికారులు ఉన్నతాధికారుల ముందు ఉంచి ఏ ఏ పనులు ఏ మేరకు జరిగాయి ఎంత మేరకు నిధులు ఇచ్చారు వంటి విషయాలను వివరించారు అలాగే అధిక మొత్తంలో రహదారులు సిసి రహదారుల నిర్మాణానికి నిధులు అడ్వాన్స్ రూపంలో గుత్తేదారులకు చెల్లించడం జరిగిందని ఈ సోషల్ ఆడిట్ నిర్వహణలో గుర్తించారు. కాగా సోషల్ ఆడిట్ నిర్వహించే సిబ్బంది ప్రభుత్వం బాధ్యతా విధంగా నమ్మకంతో పనుల వివరాలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించి నివేదికలు తయారు చేయాలని ఆదేశించిందని అయితే ఆడిట్ బృందం చేపట్టిన ఆడిట్లో సక్రమంగా నివేదికలు తయారు చేయకపోవడం పట్ల ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

తప్పనిసరిగా సోషల్ ఆడిట్ నిర్వహించే ఆడిట్ బృందం విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇకపై అటువంటిది జరగకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోను భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని దీనిపై పూర్తిస్థాయి నివేదికలు అందిన తర్వాత బాధ్యులపై చర్యలు నిధుల రికవరీ చేపట్టడం జరుగుతుందని ముఖ్యంగా ఈ నిధుల దుర్వినియోగానికి బాధ్యులుగా ఎంపీడీవో ఉపాధి హామీ. ఏపీఓలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పిడి శివయ్య తెలిపారు అలాగే అధికారులు బాధ్యతాయుతంగా పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని నిరంతర పర్యవేక్షణ ఉండాలని గ్రామపంచాయతీ పరిధిలో జరిగే అన్ని పనులకు ఆయా పంచాయతీ సర్పంచ్లకు ఎంపీటీసీలకు ఉపాధి హామీ పథకం అధికారులు సమాచారం అందించాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి ఎంపీడీవో ఇమ్మానియేల్ మండలంలోని వివిధ సకల అధికారులు వివిధ శాఖల సిబ్బంది ఉమ్మడి కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి ఎంఎల్ఏ సాయం

విశాలాంధ్ర-కూనవరం : చూచిరేవులగూడెం గ్రామంలో గతరాత్రి తెల్లంముత్తయ్య అనే గిరిజనుడి పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. రంపచోడవరం ఎంఎల్ఏ మిరియాల శిరీషాదేవి భాస్కర్ దంపతులు బాధితులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయంచేయడం జరిగింది. బాధితులకు ఇళ్ళు కట్టించే బాధ్యత తీసుకుంటానని,అధైర్య పడవద్దని బాధితులకు హామి ఇవ్వడంజరిగింది.అదేవిధంగా నిత్యావసర వస్తువులు ఇంటి సామాన్లు కూడా ఇచ్చి అగ్నిప్రమాద బాధితులను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం నిరోష,గడేసుల రంజిత్ కుమార్, గడ్డిపాటి ప్రసాద్, నోముల సత్యనారాయణ, సాయిలి రాజేష్, నలజాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సాయి రాజేష్ రెండు వేలుఆర్థిక సాయం : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాయిలి రాజేష్ అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి తన వంతు సాయంగా 2000 రూపాయలు నగదును అందించారు. జరిగిన నష్టాన్ని ఎవరూ పూడ్చలేమని అసలే పేద కుటుంబాల్లో అగ్ని ప్రమాదాలవలన సర్వం కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-గంగవరం : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) గంగవరం మండల శాఖ నూతన కార్యవర్గాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్నికల అధికారి అయిన జి తేజ రావు ఆధ్వర్యంలో స్థానిక మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగింది కార్యవర్గంలో మండల శాఖ గౌరవ అధ్యక్షుడిగా రఘు బాబు దొర, అధ్యక్షుడుగా సిహెచ్ రాంబాబు దొర, అధ్యక్షుడిగా కారం బొజ్జి దొర, అసోసియేట్ మహిళ అధ్యక్షురాలుగా ఎల్ రుక్మిణి, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ వెంకటేశ్వరరావు కోశాధికారిగా ఆర్ సత్య కిరణ్ రెడ్డి, కార్యదర్శులుగా ఆర్ చిన్న వెంకటరెడ్డి, చవలం కృష్ణ, అన్నం చెన్నారెడ్డి, బి వంశీ ప్రియ, కే భవాని, ఎన్ దుర్గాదేవి, కానెం రాంబాబు, ఎస్ గంగాభవాని మండల ఆడిటర్‌గా సిహెచ్ నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిలర్లుగా సిహెచ్ రాంబాబు దొర, సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎం వెంకన్న దొర, సిహెచ్ రామకృష్ణారెడ్డి, ఎల్ రుక్మిణీదేవి ఎమ్మెస్ సాయిబాబా, మహిళా కమిటీ ఎస్సార్ విజయలక్ష్మి (కన్వీనర్)పి ఉమాదేవి,ఎస్ సునీత కుమారి, పి దుర్గా భవాని, ఎస్ రాజేశ్వరి, పి ఉమా మాధురి, సిపిఎస్ కమిటీ కె.రాంబాబు(కన్వీనర్), ఎంవిజి ప్రసాద్, కే వెంకన్న దొర, పరదా విజయకుమారి, చవలం కృష్ణదొర,జి లలిత, టెక్నికల్ సెల్ కే.శ్రీనివాసరావు దొర,కే దామోదర్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా మండల అధ్యక్షులు సిహెచ్ రాంబాబు దొర ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ద్వారా 50 ఏళ్ళు లో ప్రతి ఉపాధ్యాయుడు ఎన్నో ఆర్థిక ఫలాలను పొందగలిగామని, మన జీవన ప్రమాణాలు మెరుగుదలకు యుటీఎఫ్ ఎంతగానో కృషి చేసిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి కృష్ణ మాట్లాడుతూ సంగమంటే లక్షల మంది గొంతుల కలయిక - కదలికని, సంఘం అంటే పోరాట స్ఫూర్తి, సంఘం అంటే కులమతాలకతీతంగా ప్రజల గొంతుకని సంఘం ఎప్పుడు అభ్యుదయ భావాలతో, సామాజిక స్పృహతో బాధిత వర్గాల పక్షాన, నిస్సహాయుల పక్షాన ఉంటుందన్నారు. తదనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులచే ఎన్నికల అధికారి జి. తేజోరావు ప్రమాణ స్వీకారం చేయించారు.

ఘనంగా అంతర్జాతీయ మత్స్య దినోత్సవ వేడుకలు

పాల్గొన్న పార్వతీపురం, సీతమ్మపేట ఐటిడిఏ పిఓలు

విశాలాంధ్ర-పార్వతీపురం : అంతర్జాతీయ మత్స్య దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు అశుతోష్ శ్రీవాత్సవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం నవంబర్ 21న అంతర్జాతీయ మత్స్య దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.పార్వతీపురం మన్యం జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికి మత్స్యకారులు కృషి చేయాలని సూచించారు. దేశంలోనే అత్యంత పొడవైన సముద్ర తీర ప్రాంతం మన రాష్ట్రంలోనే ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో చాలా నదులు ఉన్నాయని అన్నారు. జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికి చాలా అవకాశాలు ఉన్నాయని స్థానికంగా ఉన్న వనరులకు ఉపయోగించుకుని జిల్లాను ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు. మత్స్యకారులకు అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా మత్స్యశాఖ అధికారికి సూచించారు. మత్స్యకారులకు ఐటీడీఏ తరపున సహాయ సహకారం ఉంటుందని పి.ఓ అన్నారు. గత నెలలో సీతంపేటలో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో మరిన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. సంప్రదాయ పద్ధతిలో చేపల వేట చేస్తున్నారని, టెక్నికల్ గా కూడా చేపల వేటను చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. టెక్నికల్ శిక్షణకు ప్రతిపాదనలు సమర్పించాలని మత్స్య శాఖ అధికారికి ఆదేశించారు. తోటపల్లి రిజర్వాయర్ లైసెన్స్ మంజూరుకు దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. తోటపల్లి రిజర్వాయర్ చుట్టు నాలుగు మండలాలు ఉన్నాయని, లైసెన్స్ మంజూరుకు సమగ్ర నివేదిక ఇవ్వాలని మత్స్యశాఖ అధికారికి పిఓ ఆదేశించారు. సీతంపేట ఐటిడిఎ పి.ఓ సి యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతంపేట ఐటిడిఎ సంస్థ మత్స్యకార అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న చెరువులు, జల వనరులలో కొత్త చేపల పెంపకానికి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. కొత్త పద్ధతుల ద్వారా నాణ్యత, పరిమాణం వచ్చేలా ఆరోగ్యకరమైన చేపలు వచ్చేలా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. చేపల విక్రయం కోసం మత్స్యకారులకు కూలింగ్ బాక్స్ లు కలిగిన స్కూటర్లు, ఫ్రిజ్ లు ఉన్న ఆటోలను సబ్సిడీ ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అక్టివ్గా ఉన్న మత్స్య సంఘాలకు ఇచ్చే స్కూటర్లు, ఆటోలలో యాభై శాతం మహిళా మత్స్యకారులకు ఇవ్వాలని తీర్మానించడం జరిగిందని పి.ఓ పేర్కొన్నారు. మత్స్య సంపద అభివృద్ధికి మహిళా మత్స్యకారులు కృషి ఉందన్నారు. చేపల చెరువులు మహిళలకు ఇస్తే, మహిళలు కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఒకే రకమైన చేపలను పెంచకుండా, వాతావరణానికి అనుగుణంగా కొత్త రకం చేపలను పెంచాలని సూచించారు. రొయ్యల పెంపకంతో అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి

వేముల తిరుపతయ్య మాట్లాడుతూ ఐటిడిఏ ద్వారా జిల్లా మత్స్య శాఖకు నిధులు ఉన్నాయని తెలిపారు. మత్స్యకార అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వం చేర్చిందని అన్నారు. మత్స్యకారులకు వలలు, వేటకు అవసరమైన పరికరాలను పార్వతీపురం, సీతంపేట ఐటిడిఎల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. మత్స్యకార సంఘాల సామాజిక బాధ్యతే జిల్లా మత్స్య సంపదను అభివృద్ధి పరుస్తుందని అయన అభిప్రాయపడ్డారు. మత్స్యకార సంఘాలు ఐకమత్యంతో జిల్లా మత్స్య సంపద అభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని అన్నారు. మహిళా మత్స్యకారులకు ప్రభుత్వం సబ్సిడీపై స్కూటర్లను అందిస్తుందని పేర్కొన్నారు. మత్స్యకారులు అందరు జిల్లా మత్స్య సంపద అభివృద్ధిపై దృష్టి పెట్టి, లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాలకొండ, సాలూరు డివిజనల్ మత్స్య శాఖ అధికారులు,పార్వతీపురం మత్స్యకార మహిళా సంఘ అధ్యక్షురాలు రాజు, ట్రైబల్ సంఘ నాయకులు చిన్నారావు, మత్స్యకార సంఘ నాయకులు, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

మారిన నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు షెడ్యూల్

విశాలాంధ్ర-పార్వతీపురం : సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ మారిందని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు నీటి వినియోగ దారుల సంఘాల ఎన్నికలపై సంబంధిత అధికారులతో గురువారం టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సంబంధించి మారిన షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 5న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. అదే రోజున అసాధారణ సమావేశం నిర్వహించే ప్రదేశాన్ని ప్రచురించడం జరుగుతుందని అన్నారు. 8న ఎన్నికల అధికారి నేతృత్వంలో నీటి వినియోగదారుల సంఘాలు అసాధారణ సమావేశం జరుగుతుందని, అదే రోజున మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని ఆయన మూచెప్పారు. 11న ఎన్నికల అధికారి నేతృత్వంలో నీటి పంపిణీ సంఘాలు (డిస్ట్రిబ్యూటరి) ఎన్నికలకు అసాధారణ సమావేశం జరుగుతుందని, అదే రోజున మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులకు, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల నీటి పంపిణీ సంఘాల అధ్యక్షులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 14న ఎన్నికల అధికారి నేతృత్వంలో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల ఎన్నికలకు అసాధారణ సమావేశం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.

1/70 చట్టానికి తూట్లు

- చింతలవీధి పంచాయతీలో జోరందుకున్న అక్రమ నిర్మాణాలు
- పంచాయతీ, రెవెన్యూ అధికారుల కనుసన్నలో
- గిరిజనేతరుల అక్రమ నిర్మాణాలు
- పంచాయతీ తీర్మానం, ల్యాండ్ కన్వెర్షన్ లేకుండానే నిర్మాణాలు..

విశాలాంధ్ర-పాడేరు : అడవుల్లో ఆదివాసీలకే ఆస్తి హక్కు ఉండాలన్న నినాదంతో కేంద్ర ప్రభుత్వం ఐదో షెడ్యూల్లో చేర్చి తెచ్చిన 1/70 చట్టానికి కొందరు అక్రమార్కులు తూట్లు పొడుస్తున్నారు. ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం, అంతరించి పోతున్న తెగలను కాపాడలనే లక్ష్యంతో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఆదివాసీలకు రక్షణ కల్పించడం మాట అటుంచి గిరిజనేతరులకు మాత్రం కాసుల పంట పండిస్తోంది. ఇదంతా అధికార యంత్రాంగం ఎదుటే జరుగుతున్నా ఏనాడు అడ్డుకున్న పాపనపోలేదని గిరిజనులు వాపోతున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల పరిధిలో చింతలవీధి పంచాయతీలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల కనుసన్నలో గిరిజనేతరులు యదేచ్ఛగా భారీ భవంతులు వ్యాపార సముదాయా(దుకాణాల) నిర్మాణాలు జోరుగా కొనసాగిస్తున్నారు. చింతల వీధి పంచాయతీలో పూర్తిగా 1/ 70 చట్టాన్ని అతిక్రమిస్తూ రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి గిరిజనేతరులతో కుమ్మక్కై రహదారికి ఇరువైపులా ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారు. అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ అధికారులు అమ్ముడు పోయారు. వీటన్నిటికీ మూల కారణం గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల కనుసన్నలలో జరగడమేనని పలు ప్రజా సంఘాలు ఆరోపణలు చేస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ గ్రామ పంచాయితీ తీర్మానం లేకుండా, రెవెన్యూ ల్యాండ్ కన్వర్షన్ అనుమతులు లేకుండా ప్రభుత్వ స్థలాలలోనే

గిరిజనేతరులు రెవెన్యూ అధికారుల అండదండలతో నిర్మాణాలు చేస్తున్నారు. అలాగే నిర్మాణదారుల నుండి అధిక మొత్తంలో అక్రమ వసూలు చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు. ప్రధాన రహదారికి ఇరువైపులా కొంత ప్రభుత్వ స్థలాలు, పంట పొలాలలో వున్నాయి. కాగా ముందుగా పంట పొలాలకు తప్పనిసరిగా గ్రామ తీర్మానం, ల్యాండ్ కన్వర్షన్ చేయాల్సి ఉన్నపటికీ అదేమీ చేయకుండానే వ్యాపార సముదాయాలు నిర్మాణానికి దొడ్డి దారిలో అనుమతులను ఇచ్చి పెద్ద పెద్ద భవనాలు, వ్యాపార సముదాయాలు నిర్మాణాలు జరిపేందుకు రెవెన్యూ అధికారులు సహరిస్తున్నారు. అంటే ఎంత బరితెగించారో ఇట్టే అర్థమవుతుంది, అంతేకాకుండా వాస్తవానికి ఇక్కడ నిర్మాణాలకు విద్యుత్ మీటర్లకు అధిక మొత్తంలో సొమ్ము తీసుకొని అనుమతులు ఇస్తూ విద్యుత్ మీటర్లు రావడానికి కూడా సహాయ సహకారాలు అందజేస్తురంటే ఏమనుకోవాలి,గుట్టుచప్పుడు కాకుండా చేతివాటం ప్రదర్శిస్తురనేది నగ్న సత్యం. పంచాయితీ సర్పంచ్ మహిళ కావడంతో, నిరక్షరాసి కావడంతో ఎటువంటి సిఫారసు లేకుండా రెవెన్యూ అధికారులు అధికారాన్ని తమ చేతిలో తీసుకొని ఆడిందే ఆట పాడిందే పాట అనట్లుఅంత వారై ఆమెకు తెలియకుండానే ఇష్టానుసారంగా నిర్మాణ అనుమతుల ఇచ్చి దగ్గరుండి చేస్తున్నారు. గ్రామపంచాయతీ,

రెవెన్యూ అధికారులు తమదైన శైలిలో వెళ్తూ అందిన కాడికి దోచుకుంటూ అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడంతో రెచ్చిపోయిన గిరిజనేతరులు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. కొంతమంది గిరిజనేతరు లకు ఎవరు నిర్మిస్తున్నారని అడిగితే మేమే నిర్మిస్తున్నామని, పంచాయతీ, రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకొనే నిర్మాణాలు చేస్తున్నామని, సమాధానం చెప్పడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. విచిత్రం ఏమిటంటే మీకేమైనా వివరాలు కావాలంటే పంచాయతీ ,రెవెన్యూ అధికారులకు అడిగి తెలుసుకోవచ్చని చెప్పడం కొసమెరుపు. అంటే గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులు ఎంత బరితెగించారో దీనిని బట్టి అర్థమవుతుంది. ఇటువంటి రెవెన్యూ అధికారుల వల్ల గిరిజనుల హక్కులు, చట్టాలకు, గిరిజనుల గుండె కాయ లాంటి 1/70 చట్టం కనుమరుగై పోయే ప్రమాదం లేకపోలేదని పలువురు వల్లిగా పంచాయతీ, రెవిన్యూ అధికారుల తీరుపై మండిపడుతున్నారు . ఒక మాటలో చెప్పాలంటే అల్లూరి సీతారామరాజు జిల్లా లోఅడపా దడపా అక్కడక్కడ 1/70 చట్టం అమలులో ఉందనే భయంతో కొంతమంది గిరిజనేతరులు భయపడుతు గిరిజనుల పేరిట బినామీ పేర్లతో ఇల్లు, భావనలు, వ్యాపార సముదాయాలు నిర్మాణాలు నిర్మించి ఉంటే వుండచ్చు నెమే కానీ పాడేరు మండలం చింతలవీధి పంచాయతీలో మాత్రం ఇందుకు విరుద్ధంగా 1/70 చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని గిరిజనేతరులతో కుమ్మక్కై చేతినిండా కాసులు తీసుకొని చట్టాన్ని కూని చేసారనడంలో ఎటువంటి సందేహమే లేదనీ చెప్పవచ్చు... మరిన్ని ఎపిసోడ్ తో త్వరలో మరిన్ని కథనాల ప్రచారంతో పాఠకులకు పరిచయం ఈవ్వనున్నాము వేచిచూడాల్సిందే.

ఎంప్లాయిమెంట్ సృష్టి ఎంతవరకు జరిగింది

శాసనసభలో ప్రశ్నించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : వెనుకబడి జిల్లాల్లో ఎంప్లాయిమెంట్ సృష్టి ఎంతవరకు జరిగింది అనే విషయాలు తెలియజేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర శాసనసభలో ప్రశ్నించారు. గురువారం జరిగిన శాసనసభ సమావేశంలో ఆయన వివిధ విషయాలు పై మాట్లాడారు రాష్ట్రంలో 8 వెనుకబడిన జిల్లాలు ఉన్నట్లు గుర్తించారని ఆయా జిల్లాల్లో విద్య, వైద్యం, ఉద్యోగ సృష్టి విద్యుత్,తాగునీరు తదితర అంశాల అభివృద్ధికి ప్రత్యక్షరార్థ జరుగుతుందని అందులో భాగంగా వెనుకబడి జిల్లాలో ఉద్యోగ సృష్టి ఎంతవరకు జరిగింది అన్న నివేదికలు స్పష్టంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సోషల్ ఎకానమికల్ ఎన్విరాన్మెంట్ సర్వేసర్ కి వెనుకబడి జిల్లాలో ఏ కార్యక్రమం చేపడితే ఉపయోగం ఉంటుందో ఆలోచన చేస్తే అందరికీ కృతజ్ఞతనంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. తాను వెనుకబడిన జిల్లా నుంచి వచ్చిన వాడిని ఇప్పటికే కొన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం లేదని ఎమ్మెల్యే సభకు వివరించారు ఉపాధి ఉద్యోగ సృష్టి జరిగితే వెనుకబడిన ప్రాంతాలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు.

పెద్దఎత్తున ఎగుమతులు కోసం అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్

విశాలాంధ్ర-పాడేరు : అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రోగ్రామ్‌లో ఉన్న భారతీయ ఎగుమతిదారులు వార్షిక బ్లాక్ ఫ్రైడే మరియు సైబర్ మండే (బిఎఫ్ సిఎం) సేల్ ఈవెంట్‌లో మిలియన్ల కొద్దీ 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ప్రదర్శించడానికి సిద్ధంగా ఉన్నారని అమెజాన్ ఈరోజు ప్రకటించింది. ఈ సంవత్సరం, కస్టమర్‌లకు గత సంవత్సరం కంటే ఎక్కువ రోజులు షాపింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది. నవంబర్ 21న ప్రారంభమై డిసెంబర్ 2న ముగిసే ఈ సేల్ ఈవెంట్ కోసం భారతీయ ఎగుమతిదారులు అమెజాన్ యొక్క గ్లోబల్ మార్కెట్‌ప్లేస్‌లలో 50,000కి పైగా కొత్త ఉత్పత్తులను విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ కస్టమర్‌లు హోమ్ మరియు కిచెన్ తో సహా అనేక రకాల ఉత్పత్తులను కనుగొనగలరు మరియు షాపింగ్ చేయగలరు.

చిరుద్యోగికి ఘన సత్కారం

విశాలాంధ్ర-పార్వతీపురం : గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామంలో పంచాయితీ సెక్రటరిగా పనిచేసి బదిలీపై వెళ్లినచిరుద్యోగి శ్రీనివాసరావుకు ఘన సత్కారం జరిగింది. పంచాయతీలో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు కలిగించకుండ, నీతి నిజాయితీగా పనిచేసిన శ్రీనివాసరావుకు తోటపల్లి ప్రాంగణంలో చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తాడేల తిరుపతిరావు అధ్యక్షతన ఘనసత్కారం జరిగింది. సీఐ తిరుపతిరావు మాట్లాడుతూ పంచాయతీ సెక్రటరీగా శ్రీనివాసరావు గారు ఎక్కడ పని చేసినా నిజాయితీగా పనిచేస్తారని, గతంలో గుమ్మలక్ష్మీపురంలో పనిచేసి మంచి అధికారిగా పేరు తెచ్చుకొన్నారని, ఇప్పుడు తోటపల్లి గ్రామంలో కూడా ఘన సన్మానం పొందినందుకు అభినందించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు మాట్లాడుతూగ్రామ ప్రజలచే ఇంతటి సన్మానం పొందారంటే, శ్రీనివాసరావు తన ఉద్యోగ బాధ్యతలు ఎంత బాగా నిర్వర్తించారో అర్థమవుతుందని, ఇలాంటి ఉద్యోగి ఎక్కడున్నా అక్కడ అభివృద్ధి చెందుతుందని కొనియాడారు.తోటపల్లి టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్, జట్టు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు మాట్లాడుతూ గ్రామంలో అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడిన శ్రీనివాసరావు మంచిపేరు తెచ్చుకున్నారని అలాంటి వారిని గౌరవించడం వలన మరింతమందిస్ఫూర్తి పొందుతారని అన్నారు. ఈకార్యక్రమంలో తోటపల్లి సర్పంచ్ ఆవాల కన్నయ్య, మార్కొండ పకీరునాయుడు, వాసుదేవరావు, తామాడ పకీరు నాయుడు, మురలినాయుడు పంచాయితీ మెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు శ్రీనివాసరావుకు దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ నాలాంటి చిరుద్యోగికి ఇంత ఘనంగా సన్మానించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈసన్మానం వల్ల ఇంకా భాధ్యత పెరిగిందని యింకా ఎక్కువగా కష్టపడి పని చేయడానికి స్ఫూర్తి పొందానని చెప్పారు.

వీడివీకేలను బలోపేతం చేయాలి : ఐటీడీఏ పీవో

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏ పరిధిలో ఉన్న వీడివీకేలను బలోపేతం చేయుటకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం వెలుగు ఏపీఎంలతో నిర్వహించిన సమావేశంలో పీవో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పివో మాట్లాడుతూ వీడివీకేల్లో చేపడుతున్న గిరిజన ఉత్పత్తులను పెంచాలని ఆయన అన్నారు. అదేవిధంగా ఆ గిరిజన ఉత్పత్తులను మార్కెటింగ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వీడీవీకేల్లో ఉత్పత్తి చేసిన గిరిజన ఉత్పత్తులలో నాణ్యత తగ్గకూడదని అన్నారు. సంవత్సరం పొడుగునా వీడీవీకేలో వివిధ ఉత్పత్తులు ఉత్పత్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఏపీవో జి.చిన్నబాబు మాట్లాడుతూ మూసివేయబడిన వీడీవీకేలను మరల తెరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడీవీకేల ద్వారా ఆర్గానిక్ ఉత్పత్తులను ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఐటీడీఏ ద్వారా మైక్రో ప్రాజెక్ట్ రుణాలను ఇచ్చేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన స్త్రీనిధి రుణాలను రికవరీ చేయాలని అన్నారు. వీడీవీకేల్లో అన్నిరకాల రిజిస్టర్లు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిపిఎం ఆర్.వి.రమణ, టీవీస్వీ మండలాల ఏపిఎంలు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గంగులయ్యకు తగదు

జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు సీనియర్ నాయకుడు వినయ్ (నాని)

విశాలాంధ్ర-చింతపల్లి : రాజకీయ పార్టీలలో అధిష్టాన నిర్ణయమే శిరోధార్యమని, పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గంగులయ్యకు తగదని, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు వాడకాని వినయ్ (నాని) అన్నారు. గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబుతో కలిసి ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లోని జనసేన పార్టీ అధికారికంగా కల్పించిన పదవిని జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ వంపూరు. గంగులయ్య అంగీకరించకపోగా పార్టీకి వ్యతిరేకంగా పత్రికా సమావేశంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను కించపరిచే విధంగా ఉందన్నారు. పార్టీ ఏస్థానం కల్పించినా పార్టీకి విధేయుడనై పనిచేస్తానని గడిచిన పదేళ్లలో ఎన్నో సమావేశాలో మాట్లాడిన తమరికి.2019 ఎన్నికల్లో అరకు పార్లమెంట్ తరుపున పోటీ చేసే అవకాశం కల్పించినప్పటికి, 2024 ఎన్నికల్లో కూటమిలో భాగంగా ఆ అవకాశం లభించలేదనే విషయం తమకు తెలియంది కాదన్నారు. పార్టీని విస్తృత స్థాయిలో బలోపేతం చేసానని చెప్పుకునే మీరు స్థానిక ఎన్నికల్లో పార్టీ తరుపున ఎంతమందిని

పోటీలో నిలబెట్టారో ప్రజలకు తెలియ చేయాలని, 2024 ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించలేదనే కారణంతో మీరు చెప్పినట్టే మీ సొంత నిధులతో నిర్మించుకున్న పార్టీ కార్యాలయంలో "టిడిపి, బిజెపి" కి ఓటు వేయకండి 'నోటా' కు వేయమని అనుచరులతో మాట్లాడించిన తీరు వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అయినప్పటికి సిద్ధాంతాల మీద ఉన్న నమ్మకం, పార్టీ శ్రేణులపై ఉన్న గౌరవంతో జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్' కల్పించిన అవకాశాన్ని అవమానంగా భావించడం సరైన విధానం కాదన్నారు. మిమ్మల్ని ఏనాడూ, ఏ రకంగానూ మేము వ్యతిరేకించలేదని, కానీ నేడు మీరు చేసిన అనుచిత వ్యాఖ్యల వల్ల స్పందించాల్సి వచ్చిందన్నారు. ఏది ఏమైనప్పటికీ పార్టీ ఉంటేనే నాయకులు, కార్యకర్తలు తప్ప పార్టీ లేనిదే నాయకులు, కార్యకర్తలు లేరని గుర్తించాలన్నారు. పార్టీని, పార్టీ ఆదేశాలను గౌరవించాల్సిన స్థానంలో ఉన్న మీరే పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచన విధానాలు, సిద్ధాంతాలు తమరికి ఇబ్బందిగా ఉంటే పార్టీ కి రాజీనామా చేసి తమ స్థాయికి తగిన పదవి ఇచ్చే పార్టీకి వెళ్లొచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.. జనసేన పార్టీలో మొదటి నుంచి కష్టపడ్డ ఎంతోమంది జన సైనికులున్నారని, వాళ్ళని కాదని మిమ్మల్ని అదినేత గుర్తించారు అంటే ఎంతో గొప్ప విషయము అన్నారు. కానీ తమరు స్థాయి కోసం దిగజారి అధినేత పైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని అది తమరి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జన సైనికులు చిన్న, రాజు, నాగు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు జీకేవీధి సీఐ వరప్రసాద్ సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చే ఫేక్ కాల్స్, మెసేజ్‌లు, వీడియో కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అకౌంట్‌లో డబ్బులు కట్ అయితే 1930 నెంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు - పార్వతీపురం మన్యం
శుక్రవారం 22, నవంబరు 2024

స్వర్ణ పంచాయితీ డేటాను వేగవంతం చేయండి

డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్

విశాలాంధ్ర-చింతపల్లి : స్వర్ణ పంచాయతీ డేటాను వేగవంతం చేయాలని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ అన్నారు. స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు తో కలిసి గురువారం ఆయన చింతపల్లి పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, సచివాలయ సిబ్బందికి స్వర్ణ పంచాయితీ డేటా నమోదు చేయడంపై, %చీూజ×% బ్యాంకు లింకేజీ, హౌస్ హెూల్డ్స్ జియో టాకింగ్ విషయమై సూచనలు చేశారు. ఇదే క్రమంలో చౌడుపల్లి -2 (వాము గెడ్డ) సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ డేటా కేంద్రాన్ని సందర్శించారు, ఆధార్ జరుగుతున్న తీరును నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆధార్ సేవలను మరింత వేగంగా చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సీనియర్ అసిస్టెంట్ అంబేద్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవ ముగింపు సభ

విశాలాంధ్ర -మారేడుమిల్లి: స్థానిక గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ లైబ్రరీన్ ఏం.రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా 57వ గ్రంథాలయ ప్రాముఖ్యత గురించి, పుస్తక పఠనం, గ్రంథాలయం గురించి ఉపాధ్యాయులు వివరించారు.అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దల చేతుల మీదుగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.తాతబ్బాయి, ఏపీ ఆర్ పాఠశాల ప్రిన్సిపల్ సత్యవేణి, జడ్పీ హైస్కూల్ హెచ్ఎం నీలయ్య, ఏకలవ్య ప్రిన్సిపాల్ దేవేంద్ర శర్మ, యూపీ ఆశ్రమ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం ఎల్. దయామని, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం వీణ దేవి, పిడి సుదర్శన్ విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా కేపీ శాంతిరాజు వర్ధంతి

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండల కేంద్రం స్థానిక స్తూపం సెంటర్ వద్ద సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు కే పి శాంతిరాజు వర్ధంతిని గురువారం న్యూ డెమోక్రసీ అధ్యక్షుడు కత్తుల సుగ్గరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు కుంజ దూలయ్య మాట్లాడుతూ మారేడుమిల్లి మండలం పుల్లంగి గ్రామంలో జన్మించిన కె.పి శాంతిరాజు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడిగా, మండల అధ్యక్షుడిగా చురుగ్గా పనిచేస్తూ ఆదివాసుల హక్కుల కోసం పోడు భూముల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అనంతరం రంపచోడవరం ఏ కే ఎం ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పల్లాల లచ్చిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ఆదివాసీలకు వ్యతిరేకంగా పనిచేస్తుందని, ఆదివాసీల నివసిస్తున్న అటవీ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపద కలిగిన భూములను బడ పెట్టుబడిదారులకు కేంద్రం అప్పగిస్తూ ఆదివాసీలను బయటకు గెంటిస్తున్నారని, అలాగే ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరను నియంత్రించాలని, విద్యుత్ చార్జీలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంగల బాలుర దొర, జిల్లా నాయకుడు కత్తులు బాలు రెడ్డి, పిఓడబ్ల్యు నాయకులు అనసూయ, మండల నాయకులు బచ్చల మంగిరెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

విశాలాంధ్ర-కురుపాం : మండల కేంద్రమైన కురుపాం లో గురువారం జరిగిన వారపు సంతలో స్థానిక పోలీసులు గిరిజన మహిళలకు సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ నరసింహులు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు వాడిన మహిళలు చాలా జాగ్రత్తగా ఉండాలని కొత్త కొత్త నెంబర్లు నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్ ఇస్తామని, లాటరీలు పేలవని ఫోన్ చేస్తుంటారని అటువంటి వాటికి ఎవరు మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు . అనంతరం స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, రోడ్ యాక్సిడెంట్లు, చట్టాలు, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రిసార్ట్స్ ఓనర్ల సమావేశం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి మండల కేంద్రం స్థానిక సెవెన్ హిల్స్ రిసార్ట్స్ నందు గురువారం రిసార్ట్స్ ఓనర్స్, యూనియన్ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా టూరిజంపై ఆంక్షలు, ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకుని పై అధికారులైన కలెక్టర్, పిఓ రంపచోడవరం, సబ్‌కలెక్టర్, డిఎఫ్ఓ దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈసమావేశంలో రాజమండ్రి రిసార్ట్స్ యూనియన్ ప్రెసిడెంట్ బి మధు, మారేడుమిల్లి రిసార్ట్స్ యూనియన్ ప్రెసిడెంట్ కుక్కల రాజ్‌కుమార్‌ని సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం గౌరవ అధ్యక్షులు జయరావు, బి.వెంకట్, రామదుర్గం, షేక్ సుభాని, రబ్బాని, బి.గంగరాజు, పి.కొండబాబు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశు సంరక్షణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-చింతూరు : చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం లో గురువారం నవజాత శిశువు సంరక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నవజాత శిశువు సంరక్షణ వారోత్సవలు 15 నుండి 21 వరకు జరిగింది. గురువారం కార్యక్రమంలో నవజాత శిశు కేంద్రం డాక్టర్ హర్ష, డాక్టర్ ధర్మ తేజ శిశు భద్రత, నాణ్యత, పోషణ సంరక్షణ - ప్రతి నవజాత శిశువు, ప్రకాశవంతమైన హక్కు" గురించి వివరించారు. ఏయన్‌సి (యాంటెనాటల్ కేర్) వార్డు పిఎంసిఏ (ప్రసవానంతర సంరక్షణ) వార్డు ఎస్ఎన్‌సియు (ప్రత్యేక నవజాత సంరక్షణ యూనిట్) ఉన్న తల్లి బిడ్డలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ప్రతి తల్లి సంరక్షకుడు నవజాత శిశువు సంరక్షణ గురించి సమగ్ర సమాచారాన్ని అందుకున్నారు. ఈ సంవత్సరం భద్రత, నాణ్యత మరియు పోషణ సంరక్షణ థీమ్‌తో సమలేఖనం చేయబడింది. నవజాత శిశువులు, వారి సంరక్షకుల ప్రత్యేక అవసరాలను తీర్చే అధిక-నాణ్యత, ప్రభావవంతమైన సిసిపి సెషన్‌లను నిర్ధారించడంలో మీ నిబద్ధతను మేము విశ్వసిస్తున్నాము. నవజాత శిశువు సంరక్షణ వారాన్ని ప్రతి కుటుంబానికి విలువైన , ప్రభావవంతమైన అనుభవంగా మార్చడానికి మనం కలిసి పని చేద్దాం అని చెప్పారు. ఈకార్యక్రమంలో సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ ఎంవి కోటిరెడ్డి డాక్టర్. హర్ష, పిడియాట్రీషియన్, డాక్టర్ శశికళ, గైనకాలజిస్ట్, డాక్టర్ ధర్మ తేజ ఎస్ ఎన్ సి యు మెడికల్ ఆఫీసర్, కుమారి హెడ్ నర్సు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి సిఆర్‌టిలుగా కొనసాగించాలి

2022 పిఆర్సి ప్రకారంగా జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : అల్లూరి జిల్లా గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు పాడేరు ఐటిడిఏ ఎదుట తమ సమస్యలు పరిష్కరం చేయాలని 6వ రోజు దీక్ష కూర్చున్నారు. వారికి అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కె. రాజశేఖర్ బృందం గురువారం శిబిరం వద్ద వెళ్లి మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయ విధానం అనేది ఎక్కడ లేదు కానీ గిరిజన గురుకుల విద్యాసంస్థలలో ఎందుకు అమలుచేస్తున్నారని ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని చట్టం ఉన్నప్పటికీ వాటిని ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రభుత్వం అన్యాయం చేస్తుందాన్నారు.మిగత విద్య సంస్థల్లో పనిచేస్తున్నా ఉపాధ్యాయులకు నెలకు 50 వేలు నుంచి లక్ష వరకు జీతాలు ఇస్తున్నారు. కానీ ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పని చేస్తూ, విద్యార్థిని, విద్యార్థులకు కాపాలా కాస్తూ మంచి విద్య బోధన చేస్తున్నా గిరిజన గురుకుల ఉపాధ్యాయులకు నెల సరిపడా జీతం ఇవ్వకుండా ప్రభుత్వం అదనపు భారం మోపుతూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. 4వ తరగతి ఉద్యోగుల కోసం ఏర్పాటు జి. ఓ. నెం. 7 నుంచి గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులను తప్పించి ఉద్యోగ భద్రత కల్పించలన్నారు. అవుట్ సోర్సింగ్ విధానం రద్దు చేసి సిఆర్టి విధానం అమలు చేయాలన్నారు. 2022 పిఆర్సి ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తనీష్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పఠనాశక్తిని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : ప్రాథమిక దశ నుండే విద్యార్థులు పఠనాశక్తిని అలవర్చు కోవాలని, తెలుగు సాహిత్యంలోని నీతి శతకాలను నేర్చుకోవడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని జిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షులు టి.శివకేశవరావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా నరసిపురం ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వెంకట నాయుడు అధ్యక్షతన విద్యార్థులకు పద్యాలు పోటీలు నిర్వహించి విజేతలకు మెమెంటోలు బహుమతులను అందజేశారు. ఏడో తరగతి చెందిన యెర్రా వర్షిణి, ఆరో తరగతికి చెందిన పడాల నందు ప్రథమ ద్వితీయ స్థానాలను పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంఘం కార్యదర్శి ఎన్ బాలకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు వెంకట నాయుడు, విజయ, నిర్మల, మణి, బివి పట్నాయక్, రమేష్, ఆరుణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-బలిజిపేట : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గురువారంతో ముగిసాయి. మండల విద్యాశాఖాదికారి సామల సింహాచలం ముగింపు కార్యక్రమం లో మాట్లాడుతూ గ్రంథాలయం యొక్క ఆవశ్యకతను, పిల్లల్లో పఠనాశక్తిని గూర్చి ప్రసంగించారు. వివిధ పాఠశాలల నుండి పిల్లలు వచ్చారు. లైబ్రేరియన్ బి. రాజగోపాల్ పిల్లలకు మిఠాయిలు, బహుమతులు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఉషారాణి పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత ఇవ్వాలి

రెండవ రోజు నిరసన దీక్షలో అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు

విశాలాంధ్ర-బెలగాం : తమను కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత ఇవ్వాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు కోరారు. ఈ మేరకు పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయం ఎదుట రెండవ రోజు నిరసన దీక్షలు చేపట్టారు. ఉపాధ్యాయులు అధ్యాపకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరసాడ రమేష్, సహాయ కార్యదర్శి రాయల వెంకట్ తదితరులు మాట్లాడుతూ గత 15 -20 ఏళ్లగా చాలీచాలని వేతనాలతో గిరిజన విద్యార్థులకు 24 గంటలు విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో తమని కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. తమ పోస్టులను డీఎస్సీ నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షకు మద్దతుగా మాజీ ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన శాఖ మంత్రి శ్రీమతి పాముల పుష్పశ్రీవాణి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. మురళి మోహన్ రావు, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ పాల్గొని, ఔట్సోర్సింగ్ ఉపాధ్యాయులు అధ్యాపకులు డిమాండ్స్ న్యాయపరమైనవని వాటిని తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం, తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకుల అవుట్ సోర్సింగ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరసాడ రమేష్ నాయుడు, ఉపాధ్యాయులు శ్రీను, రమేష్, వెంకట్, మురళి, రవి, జ్యోతి, ఉమా, అప్పారావు, తిరుపతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నేత్ర శస్త్ర చికిత్సలు కోసం తరలింపు : కంటి వైద్యులు నగేష్‌రెడ్డి

విశాలాంధ్ర-కొమరాడ : జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ వారి ఆదేశాలమేరకు జిల్లాలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్య క్రమంలో బాగంగా కొమరాడ మండలం పరిధిలో వున్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో గత ఇరవై రోజులుగా నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం లలో చేసిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్ (అంతర కుసుమం) టెరిజియం (కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం గురువారం కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్ప గిరి కంటి ఆసుపత్రి విజయ నగరం కి తరలించి శుక్రవారం శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జోళ్లు, మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలకు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాలాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో కంటి వైద్య సహాయకులు రమేష్, ఆశ కర్తలు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో జాయింట్ కలెక్టర్ పూజలు

విశాలాంధ్ర-సీతానగరం : మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపులు పూజకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక విచ్చేసి ఆలయంలో ప్రత్యేకతగా ఉన్న ముడుపులను కట్టి పూజలు చేశారు. 27సార్లు ప్రదక్షిణను చేశారు. ఆలయ అర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజా చార్యులు ఆమెకు స్వాగతంపలికి పూజలు చేయించారు. పూజలు అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన ముడుపులు పూజకు పెద్ద ఎత్తున భక్తుల తరలివచ్చారు. కార్తీకమాసం కావడంతో స్వాములుకూడా పెద్దసంఖ్యలో విచ్చేసి పూజలలో పాల్గొన్నారు. ఆలయానికి మొదటిసారిగా విచ్చేసిన జాయింట్ కలెక్టర్ సీతానగరం పురప్రముఖులు సాలా హరిగోపాలరావు శ్రీలక్ష్మీనరసింహస్వామి చిత్రపటాన్ని, పూలదండను, కండువాను అందజేశారు.

స్వచ్ఛ సుందర పార్వతీపురం లక్ష్యం

విశాలాంధ్ర-జియ్యమ్మవలస : స్వచ్ఛ సుందర పార్వతీపురం లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి టి. కొండలరావు అన్నారు. గురువారం జియ్యంవలస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సంభంగి రమేష్ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో స్వచ్ఛ సుందర పార్వతీపురంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాను స్వచ్ఛ సుందర జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. స్థానికంగా ఉన్న వనరులను ఉపయోగించుకుని, వ్యర్థాలను తొలగించి, తడి, పొడి చెత్తను వేరు చేసి సకాలంలో వ్యర్థాలను సేంద్రీయ, అకర్బన భాగాలుగా విభజించడం వల్ల పార్వతీపురంలో చెత్త సమస్యను పరిష్కరించుకోవచ్చని అన్నారు. సేంద్రీయ వ్యర్థాలను కంపోస్ట్ కోసం ఉపయోగించ వచ్చని, అకర్బన వ్యర్థాలను రీసైకిల్ చేసి తిరిగి మళ్ళీ ఉపయోగించుకోవచ్చని తెలిపారు. వినూత్న ఆలోచనలతో జిల్లాలో ఆహ్లాదకర వాతావరణం తీసుకురావాలని అయన కోరారు. ప్రతి ఒక్కరి సహకారంతో స్వచ్ఛ సుందర పార్వతీపురం కల సాకారమవుతుందని అయన అన్నారు. వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతతోనే మార్పు సాధ్యమౌతుందని స్పష్టం చేశారు. జిల్లాలో స్వచ్ఛ అభియాన్, స్వచ్ఛ సంకల్ప్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నప్పటికీ కొన్ని గ్రామాల్లో బహిరంగ మల మూత్ర విసర్జన కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం వారసత్వంగా ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి, స్వచ్ఛ సుందర పార్వతీపురంలో భాగస్వాములు అవుదామని పిలుపునిచ్చారు. ప్రణాళికాబద్ధమైన వ్యర్థాల నిర్వహణతో సంపదను సృష్టించవచ్చని అన్నారు. ప్రజల అవసరాల సర్వేలు చేస్తామని దానికోసం ప్రతి గ్రామ సచివాలయ ఉద్యోగి గ్రామ పెద్దలు ప్రజలతో మమేకం అవ్వాలని అలా అయితే నాయకులతో సత్సంబంధాలు మెరుగవుతాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా సమయపాలన పాటించాలని గతంలో ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయాలు మాత్రమే ఉండేవని గ్రామాలలో విఆర్వో పంచాయితీ కార్యదర్శులతో మాత్రమే పనులు అయ్యావని ప్రస్తుతం ఒక సచివాలయంలో 11 మంది సిబ్బంది ఉండటం వలన పనులు సజావుగా చేసుకోవచ్చన్నారు ప్రస్తుతం మండలంలో 60 శాతం మాత్రమే ఎంపీసీఐ ఆధార్కు అనుసంధానం అయ్యి ఉందని మిగతాది త్వరితల పూర్తయ్యేలా చూడాలని ఆయన కోరారు మరుగుదొడ్ల సర్వే చేసి నివేదికను ఎంపీడీవో కి పంపించాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా మరుగుదొడ్లు ఉండాలని ఆయన ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండలంలో గల సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం డీజీపిఓ పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించి స్వర్ణ గ్రామపంచాయతీలపై పలు సూచనలు జారీ చేశారు అంత క్రితం గౌరమ్మపేట ఎం అల్లువాడ బిజెపి సచివాలయాలలో రికార్డులు పరిశీలన చేసి కొన్ని లోటుపాట్లను గుర్తించి సర్దేది కావాల్సిందిగా ఆదేశించారు ఈ సమావేశంలో కార్యదర్శులను ఉద్దేశించి మీ మీ సచివాలయాల పరిధిలో ఎప్పటికప్పుడు సానిటేషన్ మరుగుదొడ్ల వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆదేశించారు.

దర్జాగా కబ్జా

- చెరువులు, కొండవాగులపై కన్నేసిన వ్యాపారి
- బాగువలస తెదేపా నాయకుడి అండతో బొబ్బిలి-సాలూరు సరిహద్దులో భూదందా

విశాలాంధ్ర-సాలూరు : గిరిజన భూములపై బాగువలసకు చెందిన వ్యాపారి కన్నేసి కాజేయాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. బొబ్బిలి సాలూరు మండలాల సరిహద్దు గ్రామాలైన కొయ్యకొండవలస, చెల్లువలస గ్రామాల మధ్య ఉన్న కొండ దిగువన ఉన్న కొంత ప్రభుత్వ భూమి,మరికొంత గిరిజనుల పేరిట ఉన్న డి.పట్టా భూములను బాగువలసకు చెందిన వ్యాపారి అప్పనంగా కొట్టేయడానికి ప్రణాళికలు రూపొందిచినట్లు తెలుస్తుంది.అందులో భాగంగా కొండ దిగువన దాదాపు 30 అడుగుల లోతులో ఉన్న కాలువను తలపించే భూమిని జెసిబితో చదును చేసేందుకు రంగం సిద్ధం చేశారు.ఈ ప్రణాళిక అంతా బాగువలస తెదేపా నాయకుని అండతో వ్యాపారి అమలు చేస్తున్నట్లు గిరిజనులు ఆరోపిస్తున్నారు. డిపట్టా భూములు ఉన్న గిరిజనులను తమ గుప్పెట్లో ఉంచుకొని సమీపంలో ఉన్న కొండవాగును, జామి చెరువును ఆక్రమిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్థానిక గిరిజనులు వ్యతిరేకిస్తుండటంతో పగటిపూట చదును చేయడం నిలుపదల చేసి రాత్రిపూట కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. బి.లక్ష్మణదొర, సన్యాసిదొర, గంగులు అనే గిరిజన రైతులు తమ భూములు సైతం సదరు వ్యాపారి కబ్జా చేస్తున్నాడని, ప్రభుత్వ సర్వేయర్‌తో కాకుండా తమకు అనుకూలంగా ఉన్న బాగువలసకు చెందిన ప్రైవేటు సర్వేయర్ తో భూకొలత కొలిచి తమ భూములను ఆక్రమించారని ఆరోపించారు. కొండపై నుండి వర్షపు నీరు కొండవాగు గుండా ప్రవహించి దిగువన ఉన్న జామి చెరువుకు చేరుతుంది.చెరువు నీరు ఆధారంగా గిరిజనులు వ్యవసాయం సాగుచేస్తున్నారు. చెరువును సైతం వ్యాపారి కబ్జా చేయడానికి ప్రయత్నించగా గిరిజనులు అడ్డుకున్నారని తెలుస్తుంది.ఈ వ్యవహారం అంతా సాలూరు మండలం బాగువలసకు చెందిన తెదేపా నాయకుడు కనుసన్నల్లో జరుగుతుందనే వాదన వినిపిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు కబ్జా లు అరికట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

కరెంటు స్తంభాన్ని సరిచేసిన జి.మాడుగుల విద్యుత్ శాఖ

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండల కేంద్రంలో జీప్ స్టాండ్‌వద్ద గల కరెంటు స్తంభం రోడ్డును అనుకోని ఉన్న ఇళ్ళ మీదకు ఒక పక్కకు వంగిపోయింది. వర్షం, పెద్ద గాలులు వచ్చినప్పుడు స్తంభం పడిపోయే ప్రమాదం జరగడానికి ఆస్కారం ఉందని స్థానిక వార్డ్ నెంబర్ కె వి ప్రసాద్, యూనిట్ ఇంచార్జ్ మత్స్య నారాయణరాజు సమాచారం తెలియజేయడంతో జి.మాడుగుల విద్యుత్ శాఖ ఏఈ రమణ వెంటనే స్పందించి స్తంభాన్ని సరి చేశారు. వెంటనే స్పందించిన జి.మాడుగుల విద్యుత్‌శాఖ సిబ్బంది పనిచేసినా తీరును పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల ఎల్ఐ, శివ, సర్వేశ్వరరావు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ వర్కర్లకు బకాయి వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-సీతానగరం : సిఐటియు జిల్లా నాయకులు వై.శాంతి కుమారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు & కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్‌కి ప్రభుత్వం బకాయిపడ్డ ఐదు నెలల వేతనాలు చెల్లించాలని, రెండు జతలు యూనిఫారం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సబ్బులు, గ్లౌజులు, కొబ్బరి నూనె సరఫరా చేయాలి, రాజకీయ వేధింపులు అరికట్టాలని తదితర డిమాండ్లతో మండల విద్యా వనరుల భవనం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎంఈఓ సూరిదేముడుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో గల శానిటేషన్ వర్కర్స్ అనూష, గౌరమ్మ, సత్యవతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని బాధితులకు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-కొయ్యూరు : షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిగుడిసె అగ్నికి ఆహుతై సర్వం కోల్పోయిన బాధితులకు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం మహిళా అధ్యక్షురాలు శ్యామల వరలక్ష్మి టిడిపి నాయకులు కొర్రు రామ్మూర్తి నిత్యవసర సరుకులతో పాటు బట్టలు నగదు అందించారు. మండలంలో చింతలపూడి గ్రామంలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిగుడిసె దగ్ధమై ఇంట్లో వస్తువులతో పాటు సర్వసం కాలిపోయి మూడు లక్షల వరకు నష్టపోయిన పుట్టా సత్యనారాయణ దంపతులకు గురువారం నిత్యవసర సరుకులు బట్టలు నగదు శ్యామల వరలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంట్లో లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమై కట్టుబట్టల తప్ప ఏమీ మిగిలి లేదని ప్రభుత్వం ఆర్థికంగా ఆకుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను త్వరగా అందే విధంగా తాము చూస్తామని తెలిపారు అదేవిధంగా మానవతా దృక్పథంతో ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహృదయంతో ఆదుకోవాలని వరలక్ష్మి కోరారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి : అడిషనల్ ఎస్సై రాంబాబు

విశాలాంధ్ర-గంగవరం : విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి పౌరులుగా సమాజానికి ఉపయోగపడాలని అడిషనల్ ఎస్సై రాంబాబు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారాస్వాల్లో భాగంగా వివిధ పాఠశాల విద్యార్థులకు గంగవరం ఎస్సై డిభూషణం ఆధ్వర్యంలో చదరంగం క్యారమ్స్ క్విజ్ వివిధ పోటీలను నిర్వహించారు. ఆ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు కొత్తాడ (టేకుల వీధి) గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజేతలకు అడిషనల్ ఎస్సై రాంబాబు ఎంఈఓ మల్లేశ్వరరావు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యసాధనకు పాటువడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రజాక్, సూర్యనారాయణ హెచ్ సి పండరీనాథ్, పిసి శ్రీను, పిడిలు నాగమణి,ఆదయ్య పిఈటిలు పద్మావతి, రాజేష్ కుమార్, సునీత ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు

మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు

విశాలాంధ్ర-కొయ్యూరు : పాడేరు మాజీ శాసనసభ్యురాలు ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండలంలో టిడిపి సభ్యత నమోదు సరిగ్గా కొనసాగుతుందని మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలో డౌనురు పంచాయితీ గుమ్మడి వానిపాలెం, చిట్టింపాడు పంచాయతీ లింగాపురం రత్నంపేట, పంచాయతీలోని బూధ రాళ్ల పంచాయతీ పోకలపాలెంలో సభ్యత నమోదు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు ఈ సందర్భంగా తోట దొరబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు ఎంతో మనోధైర్యాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. ప్రమాదాలు సంభవించి నప్పుడు మట్టి ఖర్చులు నిమిత్తం సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు పదివేల రూపాయలు పార్టీ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు విద్య వైద్య రంగాలలో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండలంలో ఉన్న బూత్ ఇన్చార్జులు క్లస్టర్ ఇన్చార్జులు చురుగ్గా పాల్గొని ముమ్మరంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పూర్తి ఇంచార్జ్ కూనిశెట్టి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : ఎస్సై అమ్మనరావు

విశాలాంధ్ర-సీతంపేట : మండల కేంద్రంలో వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ అమ్మనరావు అవగాహన కల్పించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దు ప్రమాదాల గురు కావద్దని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపి తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని, వాహనాలకు సంబంధించి అన్ని పేపర్లు ఉండాలని, వాహనదారులకు తెలియపరిచారు. ఘాట్ రోడ్డులలో ప్రయాణించే ఆటోలు, మ్యాక్సీ పికప్‌లు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు.

మండల అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేయండి

ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును సత్కరించిన తెదేపా నాయకులు

విశాలాంధ్ర-చింతపల్లి : మండల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని చింతపల్లి ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు ను తెదేపా నాయకులు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావుకు పుష్పగుచ్ఛం అందించి దుస్సాలువతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గడచిన వైకాపా ప్రభుత్వంలో (ఐదేళ్లలో) మండలంలో ఎన్నో సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా ఉన్నాయని, అటువంటి సమస్యల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు మండలంలోని ప్రజాప్రతినిధులతో సహా ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులతో కలిసి సమన్వయం చేసుకొని మండల అభవృద్ధికి కృషి.చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవోకు వారు సూచించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరి సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో ను కలిసిన వారిలో తెదేపా సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణరావు, దేపూరు వెంగళయ్య, గంగరాజు, మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, అరకు పార్లమెంటు బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనందరావు, మైనార్టీ విభాగం నాయకుడు షేక్ కాసిం వలి, కేశవ్, యశ్వంత్, వెంకటరమణ, వెంకట్రావు, అర్జున్, ఉపేంద్ర, పౌల్, అప్పారావు, కొండబాబు తదితరులు ఉన్నారు.